క్లుప్తంగా

పెనుబల్లి విద్యార్థుల ప్రతిభ



సుమన్ చేతుల మీదుగా బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పెనుబల్లి : హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పెనుబల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన విద్యార్థులను సినీ హీరో సుమన్ అభినందించారని పెనుబల్లిలోని పునకోషి షోటోఖాన్ కరాటే స్కూల్ మాస్టర్ శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు.

శివాలయానికి వితరణ

వైరా/కొణిజర్ల: వైరా మున్సిపాలిటీ పరిధిలోని కొణిజర్ల మండలం పల్లిపాడులో గల స్వయంభూ శ్రీ శంభు లింగేశ్వరస్వామి దేవాలయానికి వైరా పట్టణానికి చెందిన చింతలపూడి వెంకటేశ్వరరావు, సౌభాగ్య లక్ష్మి దంపతులు సోమవారం రూ.50,116లు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఎనగంటి కృష్ణ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సతీష్, అర్చకుడు ముక్తేశ్వర శర్మ, జగన్‌మోహనరావు, భద్రయ్య పాల్గొన్నారు.

కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఎర్రుపాలెం: వ్యవసాయ రైతులకు కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య అన్నారు. సోమవారం మండలంలోని మామునూరు విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కరెంట్ కోతలతో పొలాలకు నీరుఅందక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కోటేశ్వరరావు, వీరాంజనేయులు, హనుమంతరావు, నారాయణరావు తదితరులు ఉన్నారు.

వాయిదా చెల్లించాలి

సత్తుపల్లి: జీఓ నంబర్ 59 కింద దరఖాస్తు చేసి డిమాండ్ నోటీసులు అందుకున్న లబ్ధిదారులు ఈ నెల 25వ లోపు ఒక వాయిదా సొమ్ము చలానా ద్వారా చెల్లించి సత్తుపల్లి తహసీల్‌లో అందించాలని తహసీల్దార్ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి రుసుము చెల్లించిన లబ్ధిదారులకు మార్చి 9వ తేదీన రిజిస్ట్రేషన్లు చేయించి, పట్టా ధ్రువపత్రాలు అందిస్తామని తెలిపారు.

గొల్లపూడి అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం 3 నుంచి 5 సంవత్సరాలు పూర్తైన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి బాలామృతం, పోషక విలువలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచ్ పసుపులేటి వినోద బాలామృతాన్ని పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జానీబీ, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, మనోజ పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం

వైరారూరల్: మండలంలోని పాలడుగు హైస్కూల్ విద్యార్థులకు సోమవారం అల్పాహారం అందించారు. పది విద్యార్థులకు ప్రత్యేక తరుగతులు నిర్వహిస్తున్న క్రమంలో పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు వినోద్ అల్పాహారాన్ని అందజేశారు. ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవిదాస్ జయంతి

మధిర: అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహనీయుడు సంత్ రవిదాస్ అని బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జీ నన్నె ఉదయ ప్రతాప్, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబన్న తెలిపారు. సోమవారం మధిర బీజేపీ కార్యాలయంలో రవిదాస్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటనారాయణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరరావు, విజయరాజు, సాంబశివరావు, వీరభద్రం, నరసింహారావు, కోటేశ్వరరావు, వీరస్వామి పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కారేపల్లి: నూతన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడారు. బడ్జెట్‌లో అన్నివర్గాలు కులాలవారిగా పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉమాశంకర్, భన్సీలాల్, సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, మంగీలాల్, వీరన్న, పిల్లి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పాండ్యానాయక్, సర్పంచ్ బానోత్ కుమార్, సొసైటి డైరెక్టర్ ఉపేందర్ పాల్గొన్నారు.

కొనుగోళ్లు సరే.. చెల్లింపులేవి?

- ధాన్యం డబ్బుల కోసం రైతుల నిరీక్షణ
- 20 రోజులైనా జమ కాని నగదు
- 60 మంది రైతులకు రూ.60లక్షల వరకు నిలిచిపోయిన వైనం



ఆరికాయలపాడులో ధాన్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

ఏన్కూరు: ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు పొలాల్లో తూకం వేసుకొని తక్షణం చెల్లింపులు చేస్తుంటే రైతులు ఐకేపీ తరపున ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి చెల్లింపుల కోసం నిరీక్షిస్తున్నారు.

19,219 క్వింటాళ్ల మేర కొనుగోళ్లు..

మండల పరిధిలోని ఆరికాయలపాడు, జన్నారం గ్రామాల్లో ఐకేపీ తరుపున డిసెంబర్ 22న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు కొనుగోలు కేంద్రాల్లో కలిపి ఇప్పటి వరకు 19,219 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు. 'ఏ' గ్రేడ్ ధాన్యం క్వింటా రూ.2,060, 'బీ'గ్రేడ్ ధాన్యం క్వింటా రూ.2,040 చొప్పున కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేశారు. రెండు కొనుగోలు కేంద్రాల్లో 291 మంది రైతులు ధాన్యం విక్రయించారు. ప్రారంభంలో ధాన్యం విక్రయించిన నాలుగు, ఐదు రోజుల్లో చెల్లింపులు జరిగాయి. ఆతరువాత చెల్లింపుల్లో జాప్యం ఏర్పడింది. గత 20 రోజుల నుంచి రైతులు చెల్లింపులు చేయడం లేదు. ధాన్యం విక్రయించి 20 రోజులు గడుస్తున్నా చెల్లింపులు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యాన పెట్టుబడులు అవసరమై రైతులు ఆవేదన పడుతున్నారు. సుమారు 60 మంది రైతులకు రూ 60 లక్షల వరకు చెల్లింపులు జరగాలి. ఐకేపీ అధికారులను అడిగితే 'ఆన్‌లైన్ చేసాం మా దగ్గర పని అయిపోయింది. డీఎం దగ్గర అగిపోయాయి. పై నుంచి నగదు రావాలి'అంటున్నారని వాపోతున్నారు. ఇందులో కొందరు రైతులకు రూ.2లక్షల నుంచి రూ.4లక్షల వరకు చెల్లింపులు జరగాల్సి ఉంది. పెట్టుబడులకు అప్పులు, ఎరువులు, మందులు ఇచ్చిన వారు బాకీల కోసం తమ చుట్టూ తిరుగుతున్నారని రైతులు అంటున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తక్షణం తమకు రావాసిన ధాన్యం చెల్లింపులు చేయాలని రైతులు కోరుతున్నారు.

రూ.4 లక్షలు రావాలి..



200 క్వింటాళ్ల మేర ధాన్యం విక్రయించగా, రూ.4 లక్షల వరకు రావాల్సి ఉంది. ధాన్యం విక్రయించి 22 రోజులు అయినా చెల్లింపులు చేయలేదు. సన్నరకం వడ్లను కూడా 'బీ'గ్రేడ్ క్రింద కొంటున్నారు. నాతో పాటు గ్రామంలో అనేక మందికి ధాన్యం చెల్లింపులు జరగలేదు. అధికారులు తక్షణమే స్పందించాలి.

– ఎలుగోటి గోవిందరెడ్డి, రైతు, ఆరికాయలపాడు

త్వరలోనే వస్తాయి..



ధాన్యంకు సంబంధించి చెల్లింపులు 15 రోజులుగా నిలిచిపోయాయి. రైతులు వద్ద కొన్న ధాన్యం వివరాలు, రైతుల జాబితా ఆన్‌లైన్ చేశాం. ఫైల్ పెండింగ్ ఉంది. పై నుంచి నగదు విడుదల కావాలంటున్నారు. పై అధికారులకు ఫోన్ చేస్తే ఐదు రోజుల్లో చెల్లింపులు జరుగుతాయని చెబుతున్నారు.

– హరినారాయణ, ఏపీఎం, ఏన్కూరు

రైతులకు ధాన్యం నగదు చెల్లించాలి



సొసైటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు

వైరా: రైతుల ధాన్యం కొనుగోళ్ల నగదు వెంటనే ఇవ్వాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో సుమారు 12 వేల మంది రైతులకు రూ.15 కోట్లకు పైగా ధాన్యం బకాయిలు ఉన్నాయని దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే రైతుల ఎకౌంట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతనిప్పు చలపతిరావు, వెంకటేశ్వరరావు, సుధాకర్, నాగేశ్వరరావు, నరసింహారావు, మధు, రమణ, రామకృష్ణ, అమరేంద్ర, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా రవి



రవికి నియామకపత్రం అందజేస్తున్న కృష్ణయ్య

సత్తుపల్లిరూరల్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా ఏలూరి రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం ఎంపీ ఆర్.కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయనకు నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, నాయకులు నీలం వెంకట్, గజ్జల కృష్ణ, రవి, సత్యనారాయణ, ప్రసాదరావు, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, శంకరయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



సత్తుపల్లి: మాట్లాడుతున్న మాజీ మంత్రి సంభాని

సత్తుపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందాయని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, రేగళ్లపాడు గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, అప్పారావు, శివవేణు, సాల్మన్‌రాజు, సుధాకర్, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఏన్కూరు: రైతులకు తక్షణం రుణమాఫీ చేయాలని టీపీసీసీ సభ్యుడు రాందాస్ నాయక్ అన్నారు. మండలంలోని రాయమాదారంలో హాత్ సే హాత్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్వర్ణ నరేందర్, వేముల కృష్ణప్రసాద్, గుగులోతు లచ్చిరాం, వెంకటేశ్వర్లు, అయోధ్య పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సన్నె ఉదయ్ ప్రతాప్

పెనుబల్లి: కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సన్నె ఉదయ్ ప్రతాప్ తెలిపారు. పెనుబల్లి మండలంలోని మండాలపాడులో బీజేపీ సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతాప్ హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. బూత్ అధ్యక్షులను నియమించి పార్టీ పటిష్టతకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ రామలింగేశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, మధుసూదన్‌రావు, నరసింహారావు, వీరభద్రం, రాము, మహేష్, రమేష్, నాయుడు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు..

కల్లూరు రూరల్: మండలంలోని వెన్నవెల్లిగ్రామంలో మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరావు, పార్లమెంట్ ప్రభారి దేవికి వాసుదేవరావు, కె.మోహన్‌రావు, మత్తి శ్రీనివాసరావు, గుమ్మా గంగరాజు, నాగుల్‌మీరా సమక్షంలో బీజేపీలో పలుకుటుంబాలు చేరాయి. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కరిణి, వీరం రాజు, రంగారావు, నాగేశ్వరావు, కృష్ణమోహన్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం



ఎంపీడీఓ సుభాషిణిని సన్మానిస్తున్న ఎంపీపీ హైమావతి, సర్పంచ్‌లు

సత్తుపల్లిరూరల్: మండలంలోని సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం సోమవారం గంగారం వాసు గార్డెన్స్‌లో ఎంపీపీ దొడ్డా హైమావతి అధ్యక్షతన జరిగింది. సర్పంచ్‌లుగా పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షించుకున్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో అన్ని అభివృద్ధి పనులను జరిగాయని చర్చించుకున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సహకరించిన ఎంపీడీఓ సీహెచ్ సుభాషిణిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత..

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం క్రైస్తవ కల్యాణ మండపానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం రూ.25 వేలు ఆర్థిక సాయం అందించారు. గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో అన్నారుగూడెం ఎస్సీ కాలనీలో కల్యాణ మండపం నిర్మిస్తున్న విషయాన్ని పొంగులేటికి తెలియజేశారు. దీంతో పొంగులేటి రూ.25 వేల నగదును అందించడం జరిగింది.

అక్రమ అరెస్టులను ఖండించండి

తల్లాడ: అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న దృష్ట్యా ఉద్యమకారులను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో శ్రీనివాసరావును నిర్బంధించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణాలో స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ప్రజా సమస్యలపై పని చేస్తున్న వారిని అరెస్ట్ చేయడం ఏంటని పోలీసులను ప్రశ్నించగా వారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

ఏన్కూరు: వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను గెలిపించాలని వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాదావత్ బుజ్జి, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు యంద్రాతి మోహన్‌రావు, పుల్లయ్య, వీరయ్య పాల్గొన్నారు.

దర్శకుడు విశ్వనాథ్‌కు లయన్స్‌క్లబ్ సంతాపం



విశ్వనాథ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: సినీ దర్శకుడు, నిర్మాత నటుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ మృతికి వైరా లయన్స్ క్లబ్ సభ్యులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. వైరా వాసవీ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో లయన్స్‌క్లబ్ రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కొల్లారాంబాబు, వెంకటేశ్వరరావు, వెంకటేష్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాజులదేవరపాడు గ్రామానికి చెందిన నండూరి పృథ్వీరాజ్, నండూరి వెంకటరామరాజు, నండూరి అనురాధలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారాబత్తుల మోహన్‌రావు, హెచ్ఎం జగదీశ్వర్, ఎస్ఎంసీ చైర్మన్ షేక్ మౌలాలి, ఎస్‌జేకేఎం కళాశాల డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్ రామచంద్రరావు, పీఈటీ మారాబత్తుల జమలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'కు విశేష స్పందన



ఎర్రుపాలెం: కళ్లజోడు పెడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు



కారేపల్లి: కంటి పరీక్ష చేస్తున్న వైద్యురాలు

ఎర్రుపాలెం/కారేపల్లి: మండలంలోని బనిగండ్లపాడు, ములుగుమాడు గ్రామాల్లో సోమవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 267 మందికి కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 69 మందికి కళ్ల అద్దాలు అందజేయగా ఏడుగురికి ఆపరేషన్ చేయించేందుకు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. కారేపల్లి మండలంలోని మంగళితండా, భజేతండా గ్రామాల్లో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాలల్లో 340 మందికి పరీక్షలు నిర్వహించి 24 మందికి కళ్ల అద్దాలు అందించారు. 43 మందికి చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి పంపించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పుల్లారెడ్డి, బ్రహ్మయ్య, వైద్యులు ప్రవీణ్, సమీర, అప్తాలమిక్ అసిస్టెంట్‌లు సాయికిరణ్, రవిరాజ్, హెచ్ఈఓ సదాశివరావు, సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ సాయిరెడ్డి, సుధాకర్, ఏఎన్ఎంలు, సిబ్బంది, వైద్యాధికారులు శ్రేష్ట, రంజిత్, హెల్త్ సూపర్‌వైజర్‌లు విజయ, పద్మ, పుష్ప, చందన, అంజలి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత మార్కుల పరిశీలన



మధిర: శ్రీనిధి పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న బృందం



వైరారూరల్: గన్నవరం హైస్కూల్‌లో..

మధిర: మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల అంతర్గత మార్కులకు సంబంధించిన రికార్డులను ప్రధానోపాధ్యాయుల టీం మూడు బృందాలుగా ఏర్పడి పరిశీలించడం ప్రారంభించినట్లు మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ తెలిపారు. మాటూరు హైస్కూల్, శ్రీనిధి కాన్సెప్ట్ పాఠశాలలో రికార్డులను పరిశీలించారని తెలిపారు. టీం లీడర్స్‌గా టీవీఎం పాఠశాల హెచ్ఎం ఎం.నారాయణ, ఇల్లూరు హెచ్ఎం జీవీఎస్ రాజు, మహదేవపురం హెచ్ఎం బి.నాగేశ్వరరావు వ్యవహరిస్తున్నారని తెలిపారు. పరిశీలన టీం సభ్యులుగా సంగమేశ్వరరావు, అహ్మద్ ఖాన్, భీమ్ శంకర్, తోట నరసింహారావు, సురేష్, సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, అబ్దుల్ బక్షి, కృష్ణ, జయరాజు, శర్మ, విజయశ్రీ పాల్గొంటున్నారని తెలిపారు.

వైరారూరల్: మండలంలోని గన్నవరం హైస్కూల్‌లోని 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను ప్రత్యేక ఉపాధ్యాయ బృందం సోమవారం పరిశీలించారు. మండల స్థాయి పర్యవేక్షణ బృందానికి చెందిన ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, శివన్నారాయణతో పాటు తదితర ఉపాధ్యాయ బృందం గన్నవరం జెడ్పీహెచ్ఎస్‌లోని ఎఫ్ఏ మార్కులను, హాజరు పట్టికలు తదితర అంశాలను పరిశీలించారు. ఎఫ్ఎస్ఎన్ అధికారి వీరభద్రరావు, హెచ్ఎస్ కూరకుల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



అన్నదానం ప్రారంభిస్తున్న లింగాల కమల్ రాజు

మధిర: పట్టణంలోని వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. సామూహిక శ్రీ వేంకటేశ్వర స్వామి వ్రతములు, బంగారు పుష్పములతో అష్టోత్తర శతనామ పూజ, సహస్ర రజిత పుష్పాలచే సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. స్వామివారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం స్వామి వారి పవళింపు సేవ, దొంగల దోపిడీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరుపతమ్మ తిరునాళ్లు



పూజలు చేస్తున్న భక్తులు

వేంసూరు: మండలంలోని లచ్చన్నగూడెం గ్రామంలో కొలువుదీరిన తిరుపతమ్మ, గోపరాజు తిరునాళ్లు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణ నుడమ అమ్మవారి కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపు నిర్వహించారు. 7వ తేది అమ్మవారి ఊరేగింపు, 8న జలబిందెలు, గుడిరి, కప్పెర, 9న నిత్య పూజలు, గొర్రెను సాగనంపుట నిర్వించనున్నారు.

ఘనంగా లింగమంతుల జాతర



బోనాలతో ఆలయానికి చేరుకున్న మహిళలు

ముదిగొండ: ప్రతీ రెండు సంవత్సరాలకొకసారి జరిగే లింగమంతుల జాతర సోమవారం యాదవుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముదిగొండ, రాఘవాపురం నుంచి బోనాలు నెత్తిన పెట్టుకుని, మేళతాలాలతో ఊరేగింపుగా బయలుదేరి పారిశ్రామిక ప్రాంతంలోని గుట్టపై వేంచేసి ఉన్న లింగమంతుని ఆలయానికి చేరుకున్నారు. మహిళలు, యాదవసంఘం సభ్యులు భారీగా చేరుకుని ఆలయంలో పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ



రైతుబంధు సమితి క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మనోహర్‌బాబు, తదితరులు

చింతకాని: మండల కేంద్రంలోని రైతువేదికలో రైతుబంధు సమితి క్యాలెండర్‌ను రైతుబంధు సమితి మండల కన్వీనర్ కిలారు మనోహర్‌బాబు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సుభద్ర, రైతుబంధు సమితి కన్వీనర్ చంద్రయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి నాగయ్య, వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీకాంత్, హరికృష్ణ, రజిత, తాహియా నౌషీన్, తేజ, ఆయేషా ఫాతిమా పాల్గొన్నారు.

కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి

తల్లాడ: భవన నిర్మాణ కార్మికుల చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి మదన్ శ్రీనివాసరావు అన్నారు. తల్లాడలో సోమవారం ఆయన భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చట్టాలను కాపాడుకునేందుకు ప్రతి కార్మికుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ మస్తాన్, షేక్ జమాల్, చిర్రా లింగయ్య, ఎస్.కె.జానిమియా, నర్సిరెడ్డి, లూర్దు రెడ్డి, కమల్ పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న రాజేశ్వరశర్మ

మధిర: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్రీయ స్వయం సేవక్ బృందం నిర్వాహకులు రాజేశ్వరశర్మ తెలిపారు. టీవీఎం పాఠశాలలో ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త లంకా కొండయ్య ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత దేశ సేవ, సామాజిక సేవ తదితర కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఎయిడ్స్ రహిత సమాజ కోసం ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. యువకుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రభుత్వ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.